RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:80 WEDNESDAY,AUGUST 19,2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :80 బుధవారం, ఆగష్టు 19, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## సూపర్ ఎల్ నినోగా మారుతున్న ఎల్ నినో మానవాళికి విరుచుకుపడుతున్న తీవ్ర పర్యావరణ ముప్పు...

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ మార్పులు తీవ్ర అలజడి సృష్టిస్తున్నాయి. సాధారణంగా ఉష్ణోగ్రతల్లో మార్పులు తీసుకువచ్చే ఎల్ నినో ప్రభావం ఈసారి అసాధారణంగా తీవ్రంగా మారుతోంది. ఐక్యరాజ్య సమితి (UN) పరిశోధనలు, అంతర్జాతీయ వాతావ రణ నివేదికల ప్రకారం సాధారణ ఎల్ నినో కాస్తా ఇప్పుడు 'సూపర్ ఎల్ నినో'గా రూపంతరం చెందుతూ జగత్తును భయాందోళనలకు గురిచేస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అసాధారణ రీతిలో పెరగడం వల్ల ఈ పరిస్థితి దాపురిస్తోంది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతిని ఒకవైపు తీవ్ర కరువు కాటకాలు, మరోవైపు అకాల వర్షాలు మరియు వినాశకరమైన మిగతా2లో



## బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదే



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపా నికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండా లని స్పష్టం చేశారు. మంగళ వారం హైదరా బాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మిగతా2లో



## హైదరాబాద్‌లో భారీ కల్తీ నెయ్యి ముఠా గుట్టురట్టు 36 టన్నులు స్వాధీనం..!

### రుచితో గుర్తుపట్టలేరు.. రవ్వతో పూస ఆకృతి!

**హైదరాబాద్ (తెలంగాణ పత్రిక ప్రతినిధి):** ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ఆడుకుంటున్న కల్తీ నెయ్యి మాఫియాపై హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్, ఆహార భద్రతా అధికారులు ఉమ్మడిగా మెరుపు దాడులు నిర్వహించారు. నగరవ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో దాదాపు 36 టన్నుల కల్తీ నెయ్యి, పాడైపోయిన మీగడతో పాటు పెద్ద ఎత్తున ముడి పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 2లో



## జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి..

### రూ. 15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

కాన్ఫరెన్స్ ను నిర్వహించిన నిర్మలా సీతారామన్, పీయూష్ గోయెల్

స్మార్ట్ సిటీ పనులను 2028 నాటికి పూర్తి చేస్తామన్న శ్రీధర్ బాబు

**తెలంగాణ పత్రిక :** తెలంగాణ పారిశ్రామిక రంగానికి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఒక కొత్త ఊపునివ్వను ందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ స్మార్ట్ సిటీ పూర్తి స్థాయిలో అందు బాటులోకి మిగతా2లో

## రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..

- రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్న మంత్రి తుమ్మల
- గతంలో విడతలవారీగా చెల్లించి రైతులపై రూ.2,630 కోట్ల వడ్డీ భారం మోపారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.20,617 కోట్లు మాఫీ చేసిందని వెల్లడి



**తెలంగాణ పత్రిక :**కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో రుణ మాఫీ ప్రక్రియ అత్యంత పేలవ ంగా సాగిందని ఆయన ఆరోపించారు. రైతు రుణ మాఫీపై మాట్లాడే నైతిక మిగతా2లో

## మరణశిక్షలో సంచలన మార్పు.. ఉరిశిక్షకు బదులు ఇంజెక్షనా..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై సుప్రీంకోర్టు కీలక విచారణ చేపట్టింది. ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి తక్కువ బాధాకరమైన, మానవీయ పద్ధతులను అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం పరిశీలిస్తోంది. కేంద్రం మిగతా2లో



## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది




- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య

2

## టిస్ స్నాతకోత్సవం.. ముఖ్య అతిథిగా సీజేఐకి బదులు మరొకరు!



- టిస్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సీజేఐ సూర్యకాంత్ స్థానంలో మరొకరు
- ఆగస్టు 2న జరగాల్సిన కార్యక్రమం ఆగస్టు 22కు వాయిదా
- విద్యార్థుల నిరసనల భయంతోనే ఈ మార్పు అని ప్రచారం
- సీజేఐ గత వ్యాఖ్యలపై విద్యార్థుల్లో వ్యతిరేకత
- షెడ్యూల్ ఖాళీగా లేదని సీజేఐ కార్యాలయం వెల్లడి

**ధర్మఘంట:** ప్రతిష్ఠాత్మక టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) తమ 86వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిని మార్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్య కాంత్ స్థానంలో టాటా మెమో రియల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్. ప్రమేశ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు సంస్థ ప్రకటించింది. గతంలో వాయిదా మిగతా2లో



## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ

2

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన

## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి



- ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని నితిన్ నబిన్ ఆరోపణ
- కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలను పదేపదే అవమానిస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా
- యువత ఆకాంక్షలపై దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచన



## అర్జున అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

- అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులకు
- అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి అభినందనలు
- షట్లర్ గాయత్రి, షూటర్ ధనుష్‌లను ప్రశంసించిన రేవంత్ రెడ్డి
- వీరిద్దరూ తెలంగాణకు, దేశానికి గర్వకారణమని వ్యాఖ్య
- జాతీయ క్రీడా పురస్కారాల విజేతలందరికీ శుభాకాంక్షలు
- భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష ముఖ్యమంత్రి అభినందనలు

-వివరాలు2లో-

# బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదే

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ.. మేం చేసి చూపించాం

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శ లు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో రుణ మాఫీ ప్రక్రియ అత్యంత పేలవ ంగా సాగిందని ఆయన ఆరోపించారు. రైతు రుణ మాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు. 2014లో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చినప్పటికీ, లక్ష రూపాయల రుణమాఫీని బీఆర్ ఎస్ ప్రభుత్వం ఒకేసారి అమలు చేయలేకపోయిం దని గుర్తు చేశారు. నాలుగేళ్ల పాటు విడతల వారీగా నిధులు విడుదల చేయడంతో రైతులపై అదనంగా రూ. 2,630 కోట్ల వడ్డీ భారం పడిందని తెలిపారు. ఇక 2018లో మళ్లీ లక్ష రూపాయల రుణమాఫీ హామీ ఇచ్చి, కేవలం సగం మంది రైతులకే వర్తింపజేసి, మిగిలిన రూ. 8,379 కోట్ల బకాయిలను పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు వారిపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తొలి పంట కాలం లోనే ఏకకాలంలో రూ. 20,617 కోట్ల రుణాలను మాఫీ చేసిందని తుమ్మల వెల్లడించారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 25,35,964 మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న పంట రుణాలను అత్యంత పారదర్శ కంగా మాఫీ చేయడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుం టోందని వివరించారు. ప్రస్తు తం దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకే పంట రుణ బకాయిలు అత్యంత తక్కువగా ఉన్నాయ ని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన నివే దిక ధ్రువీకరించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

# జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి..

తెలంగాణ పారిశ్రామిక రంగానికి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఒక కొత్త ఊపునివ్వనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ స్మార్ట్ సిటీ పూర్తి స్థాయిలో అందుబా టులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 3,245 ఎకరాల భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఈ స్మార్ట్ సిటీ ద్వారా సుమారు రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు చెప్పారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య-పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్‌లు సంయుక్తంగా నిర్వహించిన 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లి మెంటేషన్ ట్రస్ట్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరా బాద్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నింటినీ 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధాన ంలో జరుగుతున్న ఈ పనులను గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో తెలంగాణ ప్రభుత్వ వాటా 51 శాతం ఉండగా, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరు స్తోందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసర మైన ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలను వేగవంతం చేస్తు న్నామని తెలిపారు. ఇదే క్రమంలో, 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు కోరారు.

# మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

# మరణశిక్షలో సంచలన మార్పు..? ఉరిశిక్షకు బదులు ఇంజెక్షనా..?

భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై సుప్రీం కోర్టు కీలక విచారణ చేపట్టింది. ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి తక్కువ బాధాకరమైన, మానవీయ పద్ధతులను అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం పరిశీలిస్తోంది. కేంద్రం కూడా నిపుణుల కమిటీ ఏర్పాటుపై ఆలోచిస్తున్నట్లు తెలిపింది. మరణశిక్ష అమలులోనూ మానవ గౌరవాన్ని ఎలా పాటించాలనే రాజ్యాంగ ప్రశ్నపై తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు. భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై మరోసారి కీలక చర్చ తెరపైకి వచ్చింది. ఉరిశిక్షకు బదులుగా తక్కువ బాధాకరమైన, మరింత మానవీ యమైన పద్ధతిని అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం, నిపుణుల పరిశీలన, న్యాయస్థానం ముందున్న రాజ్యాంగపరమైన ప్రశ్నలపై ఆధారపడనుంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తోంది. న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఉరిశిక్ష విధానాన్ని సవాల్ చేశారు. ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం క్రూరమైన, అమానవీయమైన పద్ధతిగా మారే అవకాశం ఉందని ఆయన వాదించారు. మరణశిక్ష విధించిన వ్యక్తికి కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించే గౌరవంతో జీవించే హక్కు, దానికి అనుబంధంగా గౌరవప్రదమైన ప్రక్రియకు సంబంధించిన హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పిటిషనర్ ప్రధానంగా ఉరిశిక్షకు ప్రత్యామ్నాయంగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి పద్ధతులను పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా కాల్చివేత, విద్యుదాఘాతం, గ్యాస్ ఛాంబర్ వంటి ఇతర పద్ధతులను కూడా తన పిటిషన్‌లో ప్రస్తావించారు. అయితే ఏ పద్ధతి నిజంగా తక్కువ బాధాకరమైనది, మానవీయమైనది అనే విషయాన్ని శాస్త్రీయ ఆధారాలతో పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదించారుఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ పద్ధతుల అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టలేదు. గత విచారణల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మరణశిక్ష అమలు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీం కోర్టుకు తెలిపింది. వైద్య, న్యాయ రంగాలకు చెందిన నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. 2026 జనవరి 22న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు వెంటనే తుది తీర్పు ఇవ్వకుండా ఆదేశాలను రిజర్వ్ చేసింది. పిటిషనర్, కేంద్ర ప్రభుత్వం తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించేందుకు మూడు వారాల సమయం ఇచ్చింది. ఇదిలా ఉండగా, ప్రస్తుత చట్టపరమైన వ్యవస్థ లో మరణశిక్ష అమలు విధానం ఉరిశిక్షగానే కొనసాగు తోంది. పాత జతీూజలోని సెక్షన్ 354(5)కు సమానమైన నిబంధన ప్రస్తుతం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS)లోని సెక్షన్ 393(5)లో ఉంది. మరణశిక్ష విధించిన వ్యక్తిని ఉరి ద్వారా మరణించే వరకు శిక్ష అమలు చేయాలని ఈ నిబంధన పేర్కొంటుంది. అయితే ఉరిశిక్ష రాజ్యాంగబద్ధతపై గతంలోనూ సుప్రీంకోర్టు పరిశీలన జరిపింది. 1983లో 'దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం రాజ్యాంగబద్ధమేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడు పిటిషనర్ మాత్రం మారిన శాస్త్రీయ ప్రమాణాలు, మానవ హక్కుల దృక్పథం, గౌరవంతో కూడిన జీవితం అనే రాజ్యాంగ భావనల నేపథ్యంలో ఈ అంశాన్ని మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నారు. అయితే ప్రత్యామ్నాయ పద్ధతిని అమలు చేయడం అంత సులభమైన నిర్ణయం కాదు. ఏ విధానం తక్కువ బాధాకరమైనది? దాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్ధారించాలి? వైద్య నిపుణుల పాత్ర ఎంతవరకు ఉండాలి? మరణశిక్ష విధించిన వ్యక్తికి అమలు పద్ధతిని ఎంచుకునే అవకాశం ఇవ్వాలా? వంటి అనేక ప్రశ్నలకు సమాధానం అవసరం. అందుకే ఈ కేసు కేవలం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయం గురించిన వివాదంగా కాకుండా, మరణశిక్షను ఒక రాష్ట్రం ఎలా అమలు చేయాలి? శిక్ష అమలులోనూ మానవ గౌరవానికి స్థానం ఉందా? అనే కీలక రాజ్యాంగ ప్రశ్నగా మారింది. ప్రస్తుతం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయ పద్ధతిని సుప్రీంకోర్టు అధికారికంగా ఆమోదించిందని చెప్పడం సరికాదు. కేంద్రం పరిశీలన, నిపుణుల అభిప్రాయాలు, పిటిషనర్ వాదనలు, రాజ్యాంగపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ వ్యవహారంలో తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.

# హైదరాబాద్‌లో భారీ కల్తీ నెయ్యి ముఠా గుట్టురట్టు 36 టన్నులు స్వాధీనం..!

ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరకే లభించే పాడైపోయిన మీగడను తెప్పించి, దానికి పాలపౌడర్, పామాయిల్, వనస్పతి కలిపి ఈ కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నారు. కేవలం రుచి లేదా వాసన చూసి వినియోగదారులు కల్తీని గుర్తుపట్టడం అసాధ్యం. దీనిని ఆసరాగా చేసుకుని, నెయ్యి సహజమైన పూస ఆకృతిలో కనిపించేందుకు వీరు బొంబాయి రవ్వను కలిపినట్లు అధికారులు విచారణలో గుర్తించారు.

**బిఆర్ (BR) రిఫ్రాక్టోమీటర్ టెస్ట్‌లో దొరికిపోయారు!**

సాధారణంగా నాణ్యత పరీక్షల నుండి తప్పించుకోవడానికి ఈ ముఠా రసాయనాలు కలిపి రుచిని మేనేజ్ చేసినప్పటికీ, శాస్త్రీయ పరీక్షల్లో వీరి కల్తీ వ్యవహారం బయటపడింది. ల్యాబ్‌లో అధికారులు నిర్వహించిన బిఆర్ (BR - Butyro Refractometer) రిఫ్రాక్టోమీటర్ టెస్ట్ ద్వారా నెయ్యిలోని కల్తీ స్పష్టంగా తేలిపోయింది. రిఫ్రాక్టోమీటర్ రీడింగ్ ఆధారంగా ఎటువంటి అనుమానాలకు తావులేకుండా నాణ్యతా లోపాన్ని నిరూపించారు.

**భారీగా నిల్వలు స్వాధీనం:**

ఈ దాడుల్లో అధికారులు 25.5 టన్నుల కల్తీ నెయ్యి, 8.7 టన్నుల పాడైపోయిన మీగడ, 1800 లీటర్ల పామాయిల్ మరియు వనస్పతి నిల్వలను జప్తు చేశారు.

**పీడీ యాక్ట్ కింద కేసులు:**

ఎటువంటి ఫుడ్ సేఫ్టీ అనుమతులు లేకుండా, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో హోటళ్లు, పిండివంటల షాపులకు ఈ కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు తేలింది. బాధ్యులపై తీవ్రమైన నేరపూరిత కేసులు నమోదు చేశామని, ప్రజల ప్రాణాలతో ఆడుకునే వారిపై పీడీ యాక్ట్

# అర్జున అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

"క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభతో అర్జున అవార్డులకు ఎంపికైన గాయత్రి, ధనుష్ తెలంగాణకు గర్వకారణం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వీరితో పాటు 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలు గెలుచుకున్న విజేతలందరికీ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడా రంగంలో వారు చూపిన పట్టుదల, నిబద్ధత, కఠోర శ్రమ యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆవిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్టార్టప్‌ల ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర పార్టీ ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# టిస్ స్నాతకోత్సవం.. ముఖ్య అతిథిగా సీజేఐకి బదులు మరొకరు!

ప్రతిష్ఠాత్మక టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) తమ 86వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిని మార్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్థానంలో టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్. ప్రమేశ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు సంస్థ ప్రకటించింది. గతంలో వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 22న ముంబైలోని డియోనార్ క్యాంపస్‌లో నిర్వహించనున్నారు. వాస్తవానికి ఈ స్నాతకోత్సవం ఆగస్టు 2న జరగాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి రెండు రోజుల ముందు దీనిని వాయిదా వేశారు. అయితే, ప్రధాన న్యాయమూర్తి పర్యటన సందర్భంగా విద్యార్థుల నుంచి నిరసనలు వ్యక్తమవుతాయనే ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆకస్మిక వాయిదాతో ప్రయాణ, వసతి ఏర్పాట్లు చేసుకున్న విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వారికి జరిగిన ఆర్థిక నష్టాన్ని భర్తీ చేస్తామని సంస్థ హామీ ఇచ్చింది. గతంలో జస్టిస్ సూర్యకాంత్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు, విద్యార్థుల నిరసనలపై పోలీసు చర్యలను సమర్థించడం వంటి అంశాలు వివాదానికి దారితీశాయి. ఇదే తరహాలో హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించడాన్ని కూడా వందలాది మంది విద్యార్థులు వ్యతిరేకించారు. మరోవైపు, నవంబర్ వరకు తన షెడ్యూల్ బిజీగా ఉన్నందున కొత్త తేదీల్లో హాజరు కాలేనని ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం టిస్ యాజమాన్యానికి తెలియజేసినట్లు సమాచారం.

# సూపర్ ఎల్ నినోగా మారుతున్న ఎల్ నినో మానవాళికి విరుచుకుపడుతున్న తీవ్ర పర్యావరణ ముప్పు...

మరోవైపు అకాల వర్షాలు మరియు వినాశకరమైన వరదలు ముంచెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వ్యవసాయ రంగంపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండనుంది. వర్షపాతం గణనీయంగా తగ్గిపోయి తాగునీరు, సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడి రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భానుడి ప్రతాపానికి భూమి ఎండిపోయి దిగుబడులు పడిపోవడం వల్ల ఆహారభద్రతకు పెద్ద విఘాతం కలిగే ప్రమాదం పొంచి ఉంది. గ్లోబల్ వార్మింగ్ మరింత వేగవంతం కావడంతో సముద్ర మట్టాలు పెరగడం, ఉష్ణగాలుల తీవ్రత పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పెరుగుతున్న ఈ తీవ్ర పర్యావరణ మార్పులను అరికట్టడానికి మరియు రాబోయే నష్టాలను తట్టుకోవడానికి ప్రపంచ దేశాలు తక్షణమే సమగ్ర వ్యూహాలతో సద్ధమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలంగాణ పత్రిక
బుధవారం
ఆగష్టు 19 2026
కరీంనగర్



# ఆశ్రమ పాఠశాలలో అపరిశుభ్రతపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

-నాసిరకం భోజనం.. కుళ్లిన కూరగాయలు.. మెనూకు తిలోదకాలు
-విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఆగస్టు 19





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం, వంటగది, సరుకుల నిల్వ గది, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. తనిఖీల్లో అన్నం సరిగా ఉడకకపోవడం, నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, మధ్యాహ్నం తయారు చేసిన చారునే సాయంత్రం తిరిగి వేడిచేసి విద్యార్థులకు అందించడం వంటి లోపాలు బయటపడ్డాయి. సరుకుల నిల్వ గదిలో అపరిశుభ్రతతో పాటు వంటకు ఉపయోగించాల్సిన కూరగాయలు కుళ్లిపోయి ఉండటాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి రోజువారీ మెనూ, భోజనం నాణ్యత, అందుతున్న ఆహారంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి హెచ్చరించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాగా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారికి మెరుగైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తుంటే, క్షేత్రస్థాయిలో కొందరి నిర్లక్ష్యం ఆ లక్ష్యానికి విఘాతం కలిగిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద గొల్లగూడెం గ్రామస్థులు ఆరోపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం, కుళ్లిన కూరగాయలతో విద్యార్థులకు భోజనం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 18

జగిత్యాల జిల్లాలోని ధరూర్ క్యాంప్‌లో నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణం కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అందుబాటులో ఉన్న విస్తీర్ణం,మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జగిత్యాల అర్బన్ తాసిల్దార్ రామ్మోహన్,హౌసింగ్ డిఈ.భాస్కర్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సేకరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

-పెద్దపల్లి బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి భూ సేకరణ వేగవంతం చేయాలి
-అక్టోబర్ 15 వరకు కునారం ఆర్ఓబీ పూర్తి చేయాలి
-భూ సేకరణపై రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేస్తూ సమస్యలను పరిష్కరించాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )





అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తోకలిసి అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, తదితర అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని సూచించారు.భూయజమానులకు సంబంధించిన సమస్యలు, భూ వివరాల పరిశీలన, రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులు తదితర అంశాలను వేగవంతం చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ కీలకమైనందున, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణీత లక్ష్యాల మేరకు పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ సజావుగా జరిగేలా అవసరమైన చోట భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి పనుల పురోగతికి భూ సేకరణ కారణంగా ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం కూనారం ఆరోబీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అక్టోబర్ 15 నాటికి రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేసి వాహనాల రాకపోకలు జరిగే విధంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ. భావ్ సింగ్ , రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# వరి నుంచి ఆయిల్ పామ్‌కు మార్పు

-దాచారంలో 19 ఎకరాల్లో సాగు
-కలెక్టర్ పరిశీలన



ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

దీర్ఘకాలిక ఆదాయం కోసం రైతులు సంప్రదాయ వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన సురభి రవీందర్ రావు 10 ఎకరాలు, సురభి సంతోష్ రావు 9 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.386 ఎకరాల్లో విస్తరణ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలతో ఉద్యాన, వ్యవసాయ శాఖలు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఫలితంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 386 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు. మంగళవారం దాచారంలోని ఆయిల్ పామ్ తోటలను కలెక్టర్ పరిశీలించారు. మొదటి 3 ఏళ్లు అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని, ప్రభుత్వ సబ్సిడీలు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవనాధికారి శరత్ బాబు, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







-సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అధికారిక వేడుకల నిర్వహణ
-అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )

సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఆదేశాల మేరకు మంగళవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల (బీసీ) అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు జ్యోతి ప్రజ్వలన చేసి, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూసర్వాయి పాపన్న గౌడ్ 1650 ఆగస్టు 18న ఒక సాధారణ కుటుంబం జన్మించి, అసాధారణ సాహసంతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని గొప్ప పరిపాలన అందించారని ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణమన్నారు.?బీసీ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు, భవిష్యత్తులో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల, గ్రామ స్థాయిలో అధికారికంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిజె.రంగారెడ్డి, జిల్లా అధికారులు, జిల్లా బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాఠే స్ఫూర్తితో ముందుకు సాగాలి



తానూర్:18ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రతి ఒక్కరు అన్నభావుసాఠేను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి ఉత్తం భలేరావు అన్నారు. మంగళవారం మొగిలి గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్నభావుసాఠే 106వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉషా దర్శన్ బాలోడ్, ఉప సర్పంచ్ నితిన్ జాదవ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, వార్డు సభ్యులు, జ్ఞానేశ్వర్,షాదూల్, అన్నభావుసాఠే కమిటీ సభ్యులు,మాహిళలు, నాయకులు, గైక్వాడ్ సాయినాథ్, పుండిల్లిక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘ సభ్యులంతా ఒకరికొకరు సీట్లు తినిపించుకుంటూ సోదరభావాన్ని చాటారు.ఈ సందర్భంగా మండల గౌడ సంఘ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాభిమానం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ రాజయ్య, ముంజ భాస్కర్, కోయ్యడ భాస్కర్, సార మల్లేశం, కొమిరే లక్ష్మణ్, యాదగిరి గౌడ్, ముత్యం బాల గౌడ్, బండారి దేవయ్య, అంతటి శ్రీకాంత్, బొంగోని అనిల్, రవీందర్ గౌడ్, అమర్ గౌడ్, కిషోర్ గౌడ్ దొండ్ల దేవయ్య, జ్ఞానేశ్వర్, బత్తిని మల్లయ్య, ఉపసర్పంచ్ బండారి నరేష్, సార నారాయణ, బత్తిని సాయి గౌడ్, బత్తిని అంజయ్య, దుద్దెడ బాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ ఎస్ఐ కళ్యాణికి ఘన సన్మానం





**సుజాతనగర్, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక)**

సుజాతనగర్ పోలీస్‌స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కళ్యాణిని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఉబ్బనపల్లి కాశయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు కురిమెళ్ల శంకర్, జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ. పట్టుదలతో సబ్ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదిగిన కళ్యాణి ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు సమాజానికి సేవ చేసే బాధ్యతాయుతమైన పోలీసు ఉద్యోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఆమెను అభినందించారు. అనంతరం సంఘం నాయకులు ఎస్ఐ కళ్యాణికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దడిగల మల్లేష్, సుజాతనగర్ నాయకులు మాడుగుల ముక్తేశ్వరరావు, సహారా కాశయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు కడియాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మందల కనకరాజు, పెద్దశీను, జంపాల హనుమంతు కొత్తగూడెం మండల అధ్యక్షులు జనగామ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన మంత్రి వివేక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయం, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల గ్రంథాలయమును కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు, గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు పనితీరును మంత్రి అభినందించారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ఇన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. మంత్రి గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మామిడి రాజు

**ఇల్లంతకుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం ఏర్పాటుతో పాటు వివిధ గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచులు ప్రస్తావించిన అంశాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైన అభివృద్ధి పనులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఫోరం అధ్యక్షుడి ఎంపికపై చర్చించగా, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మామిడి రాజు పేరును సూచించారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులంతా చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఎమ్మెల్యే మామిడి రాజును శాలువాతో సన్మానించారు. ఇటీవల ప్యాక్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఊట్కూరి వెంకట రమణారెడ్డిని కూడా సత్కరించారు.



**బాధ్యతతో పని చేస్తా**

ఈ సందర్భంగా మామిడి రాజు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటానని అన్నారు. తనను ఎన్నుకున్న ఎమ్మెల్యే, సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాత మల్లేశం, నేరెళ్ల విజయ్‌గౌడ్, బొల్లవేణి మంజుల-రమేశ్, అరుకాల నవీన్, ఒల్లాల రజిత-వెంకటేశం, చింతమడక కళ్యాణ, పండుగ సునిత-తిరుపతి, కాంపెల్లి నాగరాజు, పోతరాజు చంటి, జుట్టు శేఖర్, మేడిపెల్లి భాస్కర్‌రెడ్డి, గొడుగు విఠల్, మీసాల కనకరాజు, సింగిరెడ్డి రచన-వెంకటరెడ్డి, వంచ చంద్రారెడ్డి, ఎం.లావణ్య-రవి, నాయిని నవీన్‌కుమార్, చల్లా నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 18**

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని లో అపరిశుభ్రత పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే సంజయ్ దృష్టికి రాగా జగిత్యాల మున్సిపల్ నుండి 8 జేసీబీలు,8 బ్లేడ్ ట్రాక్టర్లు, 120మంది మున్సిపల్ లేబర్ లతో చేపట్టిన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్గాలకు, పార్టీలకు అతీతంగా కాలని అభివృద్ధి, ప్రజల మౌలిక సదుపాయాల కల్పన అంతిమ లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ప్రభుత్వానికి అండగా ఉండాలని,అర్బన్ కాలని అభివృద్ధి కోసమే జగిత్యాల పురపాలక సంఘం లో విలీనం చేయటం జరిగింది



అని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ పరిధి కూడా విలీనం చేయటానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఆలయాలు, చర్చి, మజీద్ శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు.కాలనిలో ఎలాంటి పన్నుల వసూలు లేకుండా ప్రభుత్వం నిధులు కేటాయించి వసతులు కల్పిస్తుందని అన్నారు.విద్యా అభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు,6.5కోట్లతో ప్రధాన రహదారి నిర్మాణం చేసే విదంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సి పల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,ఆర్డిఓ మధుసూ దన్, కమిషనర్ సత్య ప్రణవ్,హౌసింగ్ డిఇ భాస్కర్, డీస్పీ పురుషోత్తం కౌన్సిలర్ లు చీటి లక్ష్మీనారాయణ, రామకృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోలగానిసత్యం, నాయకులు, అధికారులు, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ప్రథమ (గిరి) ప్రదర్శన







**- ఏళ్లనాటి స్వప్న కోరిక నెరవేరిన రోజు**

**-అంగారంగా వైభవంగా గోవిందా వాయిద్య నామస్మరణాలతో మార్మోగిన భక్తుల ఆనందోత్సవాలు**

**బీరుపూర్, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల కేంద్రంలోని కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ప్రథమంగా (గిరి) ప్రదర్శన నిర్వహించారు. వెయ్యి ఏళ్ల చరిత్ర గల శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని భక్తులు కొలిస్తే కొంగు బంగారమయ్యి వరాలు ఇచ్చె ఈ నరసింహునికి గిరి ప్రదర్శన ఎన్నో ఏళ్ల నుండి మదిలో మెదిలిన లక్షల మంది భక్తుల చిరకాల స్వప్న కోరిక నెరవేరే రోజు స్వామి వారి పవిత్ర జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం మంగళవారం ఆగస్టు -18 - 2026 న నెరవేరానే నెరవేరింది..! శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం చైర్మన్ చీర్నెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామివారి రతోత్సవం వద్ద అర్చకులు పూలు పండ్లు కొబ్బరికాయలు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ళు భజన వాయిద్యాలతో స్వామి వారి కొండ చుట్టు భక్తుల ఆనందోత్సవాలు నామస్పరణాలతో గిరి ప్రదర్శన చేపట్టారు. అనంతరం చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి అనుగ్రహంతో నేడు భక్తుల కోరిక నెరవేరిందని అన్నారు. స్థానిక జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దేవస్థానంపై ప్రత్యేక ద్రుష్టి సారించి గిరి ప్రదర్శన ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి తో ప్రభుత్వ సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. శ్రావణ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో అర్చకులు భక్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారుల వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా కల్పించాలి

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 18**

ఫారెస్ట్ శాఖ అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిన విద్యుత్ పనులు వెంటనే పునఃప్రారంభించాలని గట్టుమల్ల గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమల్ల గ్రామంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన గిరిజన రైతులు తమ పట్టా భూముల్లో వ్యవసాయ అవసరాల కోసం బోర్లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, విద్యుత్ సరఫరా పనులు ఫారెస్ట్ శాఖ అభ్యంతరాల కారణంగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారులైన రైతులు వ్యవసాయానికి నీటి సౌకర్యం కల్పించుకునేందుకు సంబంధిత శాఖల నుండి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ( పిఓ) నుండి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం బోర్లు ఏర్పాటు చేసుకున్నారు. బోర్లకు విద్యుత్ కనెక్షన్లు కల్పించేందుకు రైతులు తమ స్వంత ఖర్చుతో సుమారు రూ.11 లక్షల చలాన్లు చెల్లించి, విద్యుత్ స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేసే పనులు కూడా చేపట్టారు. అయితే, ఫారెస్ట్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో ఇప్పటికే భారీగా ఖర్చు చేసిన రైతులు తమ బోర్ల ద్వారా వ్యవసాయానికి నీరు అందించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంగళవారం



ఉదయం సర్పంచ్ బట్టు కనకరాజు అధ్యక్షతన గట్టుమల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించగా, గ్రామంలోని రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారుల వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు, ఫారెస్ట్ శాఖకు సంబంధించిన అభ్యంతరాలను పరిష్కరించి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరుతూ గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామసభ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ, ఇప్పటికే ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కులు కలిగి, సంబంధిత శాఖల అనుమతులతో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు విద్యుత్ సరఫరా కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఫారెస్ట్ శాఖతో సమన్వయం చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అనుమతులు ఇప్పించి, బోర్లకు



విద్యుత్ కనెక్షన్లు అందేలా సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వాలని గ్రామసభ కోరింది. గిరిజన రైతులు తమ పట్టా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న నేపథ్యంలో, వారికి నీటి సౌకర్యం కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ఇప్పటికే చెల్లించిన భారీ మొత్తాలు ఏర్పాటు చేసిన విద్యుత్ మౌలిక సదుపాయాలు వృథా కాకుండా విద్యుత్ సరఫరా పనులను తక్షణమే పూర్తి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాదారులైన గిరిజన రైతులకు వ్యవసాయ నీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. సంబంధిత శాఖల మధ్య సమన్వయం చేసి, రైతులకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో తక్షణమే జోక్యం చేసుకోవాలి" అని గ్రామసభలో సర్పంచ్ బట్టు. కనకరాజు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, రైతులు కోరారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 18

దమ్మపేట: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండల చిత్రకారుల, దృశ్యరూపకర్తల సంఘం ఆధ్వర్యంలో మల్కారం గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం ప్రతినిధుల కోరిక మేరకు మల్కారంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర నిలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రతినిధులతో కలిసి దినోత్సవ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఛాయాగ్రహణం, దృశ్యచిత్రీకరణ అనేవి కేవలం జీవనాధార వృత్తులు మాత్రమే కాదని, మానవ జీవితంలో చోటుచేసుకునే తీపి గుర్తులను, మధుర ఘట్టాలను నిక్షిప్తం చేసి ప్రాధాన్య ఘట్టాన్ని చిత్రీకరించి భద్రపరచడంలో ఈ కళాకారుల పాత్ర ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకుని వృత్తిలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలకు ఈ రంగాలే ప్రధాన జీవనాధారంగా ఉన్నాయని గుర్తుచేశారు. భావితరాలకు అందించే మహత్తర కళలని కొనియాడారు. ఒక చిత్రం నాటి సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపిస్తే, దృశ్యమాలిక ఆ క్షణాలను పునఃసృష్టిస్తుందని పేర్కొన్నారు. పల్లెల్లో జరిగే శుభకార్యాలు, సాంస్కృతిక ఉత్సవాలతో పాటు ప్రజా జీవితంలోని ప్రతి మండలంలో ఈ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ ఐక్యంగా ఉంటూ వృత్తి గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నూతన నిలయాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంఘ ప్రతినిధులకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, సంఘ అధ్యక్షులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

జగిత్యాల, ఆగష్టు 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి తన కాలంలోని సామాజిక ఆర్థిక రాజకీయ అసమాన తలను ప్రశ్నిస్తూ అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు.



పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడే కాదు కోటలను జయించిన సైనిక వీరుడిగా చారిత్రక ప్రాధాన్యత ఉందని తెలిపారు. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆత్మగౌరవం సమానత్వం సామాజిక న్యాయం ప్రజా భాగస్వామ్యం అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత బి. రాజగౌడ్ డిఆర్ఓ ప్రసాద్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జిల్లా స్థాయి అధికారులు కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాంపాండ్ల నిర్మాణంతో భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యత

-ఎల్‌నినో ప్రభావంతో నీటి సంరక్షణ చర్యలు ముమ్మరం చేయాలి: సంయుక్త కమిషనర్ శ్రీనాథ్

ఆత్మకూరు, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ సంయుక్త కమిషనర్ శ్రీనాథ్ ఆత్మకూరు మండలంలో పర్యటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు పెంచికలపేట, అగ్రంపహాడ్ గ్రామపంచాయతీలను సందర్శించారు. పెంచికల పేటలో రైతు ఎగితే రాజయ్య పొలంలో రూ.1.18 లక్షల నిధులతో నిర్మిస్తున్న వ్యవసాయ క్షేత్ర నీటి కుంట పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణకు వ్యవసాయ క్షేత్ర నీటి కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు ఎంతో అవసరమని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గత ఏడాది



ఉపాధి హామీ పథకం నిధులతో మాదాసి కమల పొలంలో రూ.లక్ష వ్యయంతో నిర్మించిన వ్యవసాయ క్షేత్ర నీటి కుంటను పరిశీలించారు. అందులో చేపల పెంపకం చేపడుతున్న రైతును అభినందించారు. ఇతర రైతులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తిరుమలగిరి గ్రామపంచాయతీ



సమగ్ర అభివృద్ధి ప్రణాళిక వివరాల నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రవిబాబు, మండల పంచాయతీ అధికారి యోగిత, సహాయ కార్యక్రమ అధికారి రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, క్షేత్ర సహాయకుడు పాష తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : డివిజన్ కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను తొర్రూరు గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమ రజని, మున్సిపల్ కౌన్సిలర్లు పేర్ల జంపన్న, తూర్పాటి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొగల్ పాలకులను ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ధీశాలి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. గౌడ సంఘాల నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన స్ఫూర్తితో బహుజనులంతా ఐక్యంగా ముందుకు సాగి రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు దికొండ శ్రీనివాస్ గౌడ్, కేఎస్పీఎస్ గౌరవ అధ్యక్షుడు శామకూరి ఐలయ్య గౌడ్, అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్‌కుమార్ గౌడ్, ఎస్ఎస్పీజీఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్ తదితర గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే మోడెం వెంకన్న గౌడ్, దేశగాని కుమార్ గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, శీలం లింగన్న గౌడ్, పెరుమాండ్ల రవి గౌడ్, తాండాల ఎల్లా గౌడ్, రావుల రాములు, చల్లపల్లి హేమాద్రి గౌడ్, బొమ్మగాని ఓం ప్రకాష్, మోడెం సోమ నరసయ్య, మద్దెల యాకన్న, బోలగాని మహేష్, క్రాంతి, బొమ్మగాని మనోజ్, బొమ్మెర రాజేష్, బుచ్చి రాములు, బొలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి హరీశ్‌రావు రూ.10 వేల ఆర్థిక సాయం



నంగునూరు, ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అండగా నిలిచారు. సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన బొజనకారి (మోచి) నాగరాజు (52) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, హరీశ్ రావుకు సమాచారం అందించారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు తరఫున మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన హరీశ్ రావుకు, గ్రామ ప్రజాప్రతినిధులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ సనాధుల బాలపోచయ్య, మాజీ ఎంపీటీసీ చౌడుచర్ల జయపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, కోల సతీశ్ గౌడ్, చింతల కిష్టయ్య, వార్డు సభ్యుడు ఆరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను చెల్లించాలి

-తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



ముధోల్:18ఆగస్టు(తెలంగాణ పత్రిక)

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడకండి రమాదేవి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబా ల ఆడపిల్లకు ఆర్థిక భరోసా కల్పించే పథకాల నిలిపివేయడం ఏమిటని విమర్శించారు. పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ శ్రీలత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల బీఆర్ఎస్ నాయ కులు బండారి గంగాధర్, కాసారం శ్రీకాంత్, రాథోడ్ గణపతి, తులసి రామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

జగిత్యాల, ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జడ్పీ హెచ్ స్కూల్లో వాటర్ త్రాగునీరు ప్యూరిఫైయర్ ను గ్రామ పంచాయతీ తరపున విద్యార్థులకు సర్పంచ్ కట్ట రాజేందర్ అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన సురక్షితమైన త్రాగునీరును అందించాలనే సంకల్పంతో గ్రామ పంచాయతీ వితరణ చేపట్టిందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు శుద్ధి చేసిన నీటి సౌకర్యాన్ని కల్పించినందుకు పాఠశాల యాజమాన్యం విద్యార్థులు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి: సిఐటియు డిమాండ్



**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 18**

దమ్మపేట: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వారి అకౌంట్లలోనే జీతాలు జమ చేయాలని, అలాగే తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం చేపట్టిన రెండు రోజుల రిలే నిరాహార దీక్షల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**ప్రధాన డిమాండ్లు & ముఖ్యాంశాలు:**

వేతనాల పెంపు: పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ?26,000 చెల్లించాలి. పీఆర్సీ & జీవో సవరణ: కార్మికులకు రెండో వేతన సవరణ (పీఆర్సీ) వర్తింపజేసి వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51 ని వెంటనే సవరించాలని కోరారు. హామీల అమలు: ఎన్నికల ముందు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చినా హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం సరైంది కాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితర కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి వేడుకలు



**ఓదెల ఆగస్టు 18 తెలంగాణ పత్రిక**

ఓదెల గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దామని ఆయనే ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ చీకట్లో మొండయ్య రాష్ట్ర గౌడ సంఘం అధికార ప్రతినిధి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ముంజల మహేందర్ గౌడ్. చింతల పరుశురాం గౌడ్ పచ్చిమట్ల స్వామి గౌడ్. ఐలు స్వామి గౌడ్. మార్క రవికుమార్ గౌడ్ శ్రీపతి మహేష్ గౌడ్ పోతుగంటి వెంకటేష్ గౌడ్. మార్క శ్రీనివాస్ గౌడ్ మాచర్ల రాజు గౌడ్ కాసారపు రాజు గౌడ్. మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సార్వత్రిక పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

-పది, ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31తుది గడువు

- నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సార్వత్రిక విద్యాకేంద్రం సమన్వయ కర్త గొట్టిపర్తి రామస్వామి

**నంగునూరు, ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):**



సార్వత్రిక పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఈనెల 31 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్లు పొందుటకు అవకాశం ఉన్నదని సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, సార్వత్రిక పాఠశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి సార్వత్రిక పాఠశాల వరమని చెప్పారు. ఈ విద్యా విధానంలో చదివిన అభ్యాసకులు రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఆసక్తి కలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు నంగునూరు ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

# మంచిర్యాల--వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఆటంకాలు లేకుండా చర్యలు

-టైటిల్ క్లియర్ ఉన్న రైతులకు పరిహారం చెల్లింపులు పూర్తి చేయాలి

-పోతారం గ్రామంలో నేషనల్ హైవే నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )**





మంచిర్యాల--వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ముత్తారం తహసిల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతి, భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,మంచిర్యాల--వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల సమస్యల కారణంగా క్షేత్రస్థాయిలో పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నట్లు నేషనల్ హైవే అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. పోతారం, సర్వారం, ఓడేడు, లక్కారం ప్రాంతాలకు చెందిన రైతులు, నిర్వాసితులతో సమావేశంలో చర్చించిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టైటిల్ క్లియర్‌గా ఉన్న రైతులకు సంబంధించి పరిహారం చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు తదితర అంశాల్లో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను రైతులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు.రైతులు, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, సమస్యల కారణంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు నిలిచిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రైతులకు నేషనల్ హైవే నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో జరుగుతున్న నేషనల్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిర్మాణ పనులు సజావుగా కొనసాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని ఆర్డిఓ సురేష్, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్, ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు, పోతారం, సర్వారం, ఓడేడు, లక్కారం ప్రాంతాల రైతులు, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

**నంగునూరు, ఆగస్టు 18(తెలంగాణ పత్రిక):**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కోల రాజు గౌడ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం, ఆత్మ గౌరవం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి కోల యాదగిరి గౌడ్, సిద్దేశ్వర గౌడ్తో పాటు సంఘ సభ్యులు కోల రాజు గౌడ్, బూరుగు నరసింహులు గౌడ్, కోల సతీష్ గౌడ్, కోల సాయిరాం గౌడ్, కాచగోని నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. పాపన్న గౌడ్ చరిత్ర, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అభివృద్ధిపై అసత్య ఆరోపణలు తగవు

-మాజీ ఎమ్మెల్యే చల్లా విమర్శలను ఖండించిన మండల కాంగ్రెస్ నేతలు

**ఆత్మకూర్, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక ):**



పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పరకాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసినట్లు నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రశంసలు తెలిపారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు విరమించుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, పర్వతగిరి రాజు, పరికిరాల వాసు, ఏరుకొండ రవీందర్ గౌడ్, రేవూరి జయపాల్ రెడ్డి, చిదురాల శ్రీనివాస్ రెడ్డి,తనుగుల సందీప్, మార్క రజనీకర్, సర్పంచులు, సమన్వయ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



-గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 18.**

కోటగిరి మండల కేంద్రంలో గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 376 వ. జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సొసైటీ సభ్యులు కోటగిరి మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులందరి కలిసి ఒకరినొకరు మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గౌడ మండల ప్రధాన కార్యదర్శి ఏ. గంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కులస్తుల పుట్టినప్పటికీ సామాన్యుల మరియు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అలాగే తెలంగాణ గోల్కొండలోని జమీందారులు జాకిర్దారులు పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టిన గొప్ప వీరుడు గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసిన గొప్ప వీరుడు అని కొనియాడారు. హైదరాబాద్ ట్యాంక్ బండి పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించడంతో మండల గౌడ కులస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోటగిరి మండల గౌడ కులస్తులు కార్యక్రమానికి హైదరాబాదుకు బారీగా తరలి వెళ్లారు .ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి. శంకర్ గౌడ్ సెక్రటరీ ఎస్. సాయిబాబా గౌడ్ మాజీ అధ్యక్షులు టి. భూమా గౌడ్ మాజీ అధ్యక్షులు ఏ. విట్టల్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం మండల అధ్యక్షులు బి .వెంక గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ కల్లుగీత కార్మికులు సాయి కృష్ణ గౌడ్ నరేష్ గౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మడేల్ అయ్య స్వామి ఆలయ అభివృద్ధికి ఎంపీ రఘురామరెడ్డి సహకరించాలి

**కొత్తగూడెం, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా కొత్తగూడెం రజక జనసేవా సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రజకుల ఆరాధ్య దైవమైన మడేల్ అయ్య స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఎంపీ రఘురామరెడ్డిని కోరుతూ వినతిపత్రం అందజేశారు.





ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక జనసేవా సంఘం నాయకులు రాచర్ల వెంకటయ్య, ఇందిరాల మురళి, మంచినీళ్ల భిక్షం, గండారం నరేందర్, ఇంద్రాల శ్రీధర్, గొల్లపల్లి భద్రయ్య, గంపల రవి, ఇందిరాల సత్యనారాయణ, గూడెపు మొండయ్య, సట్ల రవి, దామోదర్, సట్ల శేఖర్, శంకర్, కనకరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**-గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 18.**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ 376వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సొసైటీ సభ్యులు మండల గౌడ కులస్తులు పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులందరి కలిసి ఒకరినొకరు మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కులస్తుల పుట్టినప్పటికీ సామాన్యుల బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అలాగే తెలంగాణ గోల్కొండలోని జమీందారులు జాకిర్దారులు పెత్తందారులు వాళ్లందర్నీ తరిమికొట్టిన గొప్ప వీరుడు గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసిన గొప్ప వీరుడు అని కొని యాడారు. హైదరాబాద్ ట్యాంక్ బండి పై గౌడ కులస్తుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించడంతో మండల గౌడ కులస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం మండల గౌడ కులస్తులు కార్యక్రమానికి హైదరాబాదుకు బారీగా తరలి వెళ్లారు .ఈ కార్యక్రమంలో బంగ్లా రాజుగౌడ్ చేరాల రాజాగౌడ్ పాపగారి వెంకటస్వామి గౌడ్ నిమ్మల తిరుపతి గౌడ్ పాపగారి రాజుగౌడ్ లక్ష్మీపురం రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ పాపగారి శ్రీనివాస్ గౌడ్ పాపగారి యాదగిరి గౌడ్ లింగంపల్లి అభిజిత్ గౌడ్ మురళి గౌడ్ నిఖిల్ గౌడ్ గొల్లపల్లి నాగరాజు గౌడ్ సాయబు గారి సంతోష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నాంపల్లి గౌడ్ రాజు గౌడ్ సాయబు గారి స్వామి గౌడ్ లింగంపల్లి అంజా గౌడ్ నవీన్ గౌడ్ స్వామి గౌడ్ రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం







**-పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ విజయరమణరావు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్ లో ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పలు అంశాలపై చర్చించి గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను సర్పంచులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఅధికార యంత్రాంగం 30 గ్రామాల సర్పంచ్లు ప్రతి అంశంపై చర్చించడం జరిగిందని ప్రధానంగా విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజనీర్, ఆర్‌డబి, పంచాయతీ రాజ్ మరియు వ్యవసాయ శాఖ, మీషన్ భగీరథ వివిధ శాఖల అధికారులు, సర్పంచులతో కలిసి సమీక్షించడం జరిగిందని తెలిపారు.అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సర్పంచుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తీర్చాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి మండల విద్యాభివృద్ధికి 16 కోట్ల నిధులు ఖర్చు చేస్తామన్నారు. నూతన పాఠశాల భవనాలు, భవనాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. సర్పంచులు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారు కోరారు. రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సభకు రావాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లా ఆది లక్ష్మమ్మ ని పరామర్శించిన జూలకంటి రంగారెడ్డి

**-పార్టీ పరిస్థితి పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్న ఆది లక్ష్మమ్మ**

**మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక):-**



రైతు సంఘం జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి నాటి సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చెల్లా సీతారాం రెడ్డి సతీమణి చల్ల ఆదిలక్ష్మమ్మ ను మంగళవారం వారి స్వగృహమునందు కలిసి ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ పరిస్థితి ఎలా ఉందని పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దానికి జూలకంటి సమాధానం ఇస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో సాధించిన విజయాలను అవి నేటితరం యువకులకు ఎలా ఉపయోగపడాలో పార్టీ శ్రేణులకు తెలుపుతూ వారిలో నూతన ఉత్సాహాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా నాడు నిజాంకు వ్యతిరేకంగా జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడినటువంటి యోధులకు వారి భార్యలు ఇచ్చే సలహాలు గొప్పవని తెలిపారు. ఆ క్రమంలో కామ్రేడ్ చల్ల సీతారామరెడ్డి కి చేదోడు వాదోడుగా ఉంటూ నాటి రైతాంగ పోరాట విజయవంతం కావడానికి ఆమె సహకారం గొప్పదని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి పంచడం నాటి పోరాట ఫలితంగా జరిగిందన్నారు. ఆనాటి ఉద్యమం స్ఫూర్తి నేటికి కొనసాగుతుందని పేద ప్రజల కష్టాలను రూపుమాపేందుకు పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని తెలిపారు. నేటి పాలకులు తమ స్వార్థం కొరకే పదవులను అంటిపెట్టుకొని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వీటిని ఎప్పటికప్పుడు పసిగట్టి పేదలకు అండదండగా ఉంటున్నామని వివరించారు. నాటి సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శమైందని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. ఆమెను కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు వారి కుమారుడు చల్ల చంద్రారెడ్డి యువ నాయకుడు రవి నాయక్ పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )**

తెలంగాణ ప్రభుత్వం, బీసీ సంక్షేమ శాఖ ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డిమంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా బీసీ నిరుద్యోగ మహిళలకు 100% సబ్సిడీతో (యూనిట్ ధర: రూ. 12,000/ ఆటోమేటిక్ కుట్టు మిషన్‌ను అందించి, వారిని ఆర్థికంగా ప్రోత్సహించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని, 18 సంవత్సరాల నుండి 55 ఏళ్ల వయస్సు గల బీసీ మహిళలు అర్హులని, రేషన్ కార్డు కలిగి ఉండి ,వార్షిక కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలకు మించరాదని, ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 15 లోపు ఆన్‌లైన్ ద్వారా https://tgobmms.cgg.gov.in/ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని ,?ఒక కుటుంబానికి ఒక యూనిట్ మాత్రమే మంజూరు చేయబడుతుందని, ?ప్రాథమిక అక్షరాస్యత కలిగి ఉండాలని, దరఖాస్తులు అధికంగా వచ్చిన పక్షంలో కనీసం 5వ తరగతి ఉత్తీర్ణతకు ప్రాధాన్యత ఉంటుందని, ?మేరా / మేరు కమ్యూనిటీకి, వితంతువులు, నిరాశ్రయులు, ఒంటరి మహిళలు, అనాథలు, కుట్టు పనిలో నైపుణ్యం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ?దరఖాస్తులు సంబంధిత ధృవపత్రాల పరిశీలన కొరకు ఎంపీడీఓ / మున్సిపల్ కమిషనర్ / జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని, ?ఆసక్తి గల అర్హులైన మహిళలు గడువు తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా బాలరాజ్



**పాపన్నపేట, ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక)**

మండల ఉప సర్పంచుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని మండల ఉప సర్పంచుల ఫోరమ్ నూతన అధ్యక్షుడు నామపూర్ రోడ్డ బాలరాజు అన్నారు. మంగళవారం పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో మండల ఉపసర్పంచుల ఫోరమ్ ఎంపికను చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ సమక్షంలో ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సలీం రేష్మ,పత్రి సాయిలు,అనిత కృష్ణ,కోశాధికారిగా తోట్ల నిఖిత ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు పాపన్నపేట మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలమాకుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు వెల్మకన్నే అనిల్ కుమార్ సమక్షంలో పాపన్నపేట మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యక్షుడు సలీం రేష్మ,పత్రి సాయిలు,అనిత కృష్ణ,కోశాధికారిగా తోట్ల నిఖిత ప్రశాంత్ లను ఎన్నుకున్నారు .



# జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

**కామారెడ్డి, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం రాష్ట్ర బృందం చేపట్టిన పర్యటనలో భాగంగా మంగళవారం కామారెడ్డి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన లెప్రసి కంట్రోల్ బృందం జిల్లాకు విచ్చేసి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి సార్ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి, సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందం అధికారులు బిక్కనూరు, ఎస్ ఎస్ నగర్, రాజీవ్ నగర్తో పాటు డిఎంహెచ్వో కార్యాలయంలో లెప్రసీ నోడల్ పర్సన్లు మరియు వైద్య సిబ్బందికి కుష్ఠు వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బృందం అధికారులు సూచించారు. కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, వ్యాధిని తొలిదశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలిపారు.అలాగే జిల్లాలో కుష్ఠు వ్యాధిపై నిర్వహిస్తున్న సర్వేలు, అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. సంబంధిత రికార్డులు, నివేదికలను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. జిల్లాను కుష్ఠు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఎస్ ఎం ఓ డాక్టర్ రాజు, డీపీఎంవోలు ,కల్పించారు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డీఎస్ఓసురేందర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. ప్రదీప్ కుమార్, డీపీఎం జీవన్ తదితరులతో పాటు జిల్లాలోని పీహెచ్‌సీ లెప్రసీ నోడల్ పర్సన్లు పాల్గొన్నారు.

# మాందాపూర్ లో సర్వాయి పాపన్న జయంతి



కామారెడ్డి, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిపి పేట మండలం మాందాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్న గారి నాగరాజు గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్ ,కిష్టాగౌడ్, స్వామి గౌడ్, వెంకట స్వామి గౌడ్ , నర్సాగౌడ్ రామాగౌడ్, నాగరాజ్ గౌడ్ గంగాగౌడ్, తిరుపతి గౌడ్, దావీదుగౌడ్,దుర్గాగౌడ్ ,రాజాగౌడ్,సుదర్శన్ గౌడ్, శ్రీమాన్ గౌడ్ కార్తీక్ గౌడ్, అక్షయ్ గౌడ్ పాల్గొన్నారు.

# జీవో 97ను వెంటనే రద్దు చేయాలి పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్




చేగుంట ఆగస్టు18 తెలంగాణ పత్రిక న్యూస్

మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తూ జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' శాఖలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం.ఉపసంహరించుకోవాలని కోరారు.పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యత ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంలో పాలిటెక్నిక్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీలు వేర్వేరు లక్ష్యాలు, విద్యా ప్రమాణాలతో పనిచేస్తున్నాయని, వాటిని ఒకే శాఖ పరిధిలోకి తీసుకురావడం వల్ల పాలిటెక్నిక్ విద్య ఉనికి, ప్రత్యేకత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు.

# ఘనంగాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి



కామారెడ్డి , ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం కామారెడ్డిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, గౌడ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి





**-మంథనిలో ఎన్ ఏ సీ భవన నిర్మాణానికి భూమిపూజ**
**-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, బహిరంగ సభకు పక్కా ఏర్పాట్లు చేయాలి**
**-మంథనిలో పర్యటించి పలు కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధిఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )

మంథని నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథని పట్టణంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, గంగపురిలో రేపు భూమిపూజ చేయనున్న ఎన్ ఏ సీ భవన నిర్మాణ స్థలాన్ని, బస్సు డిపో సమీపంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రాంతాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంథనిలో ఎన్ ఏ సీ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని, మంత్రులు పర్యటించే మార్గాలను ముందుగానే పరిశీలించి ఎలాంటి ఆటంకాలు లేకుండా రోడ్లు, పరిసరాలను క్లియర్ చేయాలని సూచించారు.పర్యటన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్ణీత సమయానికి జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంత్రుల పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఆ రిఫుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి**
**-పీఎం అజయ్ పథకం కింద ఎస్సీ రైతులకు అవసరమైన బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలి**
**-ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు సకాలంలో పూర్తి చేయాలి**
**-సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టి మెరుగైన వసతులు కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 18 ( తెలంగాణ పత్రిక )

ఎస్సీ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్, పీఎం అజయ్ పథకం, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఎస్సీ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు 297 మంది లబ్ధిదారుల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 192 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో 117 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారుల ఎంపికను త్వరగా పూర్తి చేయాలని, సబ్సిడీ మొత్తాన్ని క్లెయిమ్ చేసేందుకు వీలుగా లబ్ధిదారుల పేరుతో నాన్-ఆపరేటివ్ బ్యాంకు ఖాతాలను బ్యాంకులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పీఎం అజయ్ పథకం కింద ఎస్సీ రైతులకు అవసరమైన బోర్‌వెల్స్ ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన రైతులకు పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు అర్హులైన విద్యార్థులందరూ సకాలంలో దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఒక్క అర్హత కలిగిన విద్యార్థి కూడా స్కాలర్‌షిప్‌కు దూరం కాకుండా దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు.సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన డైట్‌ను తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైనవసతి, మంచి వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రవణ్ కుమార్, డీఎస్‌సీడీవో రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ, దొంగతనం కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి





**-పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 18

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం అధికారులు, సిబ్బందితో స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ప్రాపర్టీ కేసులు, దొంగతనం కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించడంతో పాటు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి, చోరీకి గురైన ఆస్తి రికవరీ దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలను వినియోగించే వారిని గుర్తించి వారికి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లను నిరంతరం సమీక్షిస్తూ సంబంధిత వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలపై నిఘా కొనసాగించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్‌తో పాటు నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాల ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్-112కు ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు నాగరాజు, సాయి కిషోర్ రెడ్డి, విజయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి మండల ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

-ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసిన .

-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆగస్టు 18.





ఈరోజు మసీద్ బండ,భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన .బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి శూల్యలింగం, ఉపాధ్యక్షులు సందీప్, జగన్మోహన్ గుప్తా మరియు ఎన్నికైన ప్రతి కార్యవర్గ సభ్యులకు, అలాగే ఎన్నుకున్న సంఘం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఆర్యవైశ్య మండల అభివృద్ధికి , సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండాలన్నారు, అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఆర్యవైశ్య సంఘ సభ్యులను సంఘాలను కలుపుకునిపోతూ అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని, పేద, మధ్య తరగతి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు, మీకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఫౌండర్ రాజు గుప్తా, అశోక్ గుప్తా, పాండు గుప్తా, రేఖ, ఆనంద్ గుప్తా, సంతోష్ , కమలాకర్, కిషోర్ గుప్తా, అశోక్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా మరియు ఇతర ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘన నివాళులు అర్పించిన బేరి రామచందర్ యాదవ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆగస్టు 18.





శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు బిసి కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్. భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడన్నారు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్ కాగా చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారన్నారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారనీ, సర్వమ్మ అతడి తల్లి అని, అందరు అతన్ని పాపన్న గౌడ్ ను పాపన్న దొర అన్ని పిలిచేవారన్నారు పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడని, అతను శివున్ని కూడా ఆరాధించేవాడన్నారు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడన్నారు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పిలిచారని, హైదరాబాద్ తురుష్కుల ఆగడాలను అరికట్టిన మొదటి వీరుడన్నారు. చిన్నచిన్నగా సామ్రాజ్యాన్ని విస్తరించుకొని గెరిల్లా సైన్యాన్ని ఏర్పరచుకొని మొగులూరు పాలనకు తెలంగాణలో ముస్లిం పాలనకు ఎదురు వెళ్లిన దీరోధాతుడు మన సర్వాయి పాపన్న అని అన్నారు. ఒక్కొక్క ప్రాంతాన్ని ఆక్రమిస్తూ విజయదుర్గాలను నిర్మించాడన్నారు. పాపన్న చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని అన్నారు. మొదటి బహుజన చక్రవర్తి అని అన్నారు. బహుజనుల కోసం ఆయన పోరాడిన తీరు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోరాధాకృష్ణ చారి, భాను ప్రకాష్ చారి, శ్రవణ్ చారి, సిరిపురం హరికృష్ణ చారి, కృష్ణ గౌడ్, అశోక్ ముదిరాజ్, కిరణ్ పద్మశాలి, రజక సంఘం కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, వడ్డెర సంఘం కిరణ్, మేదరి మహేంద్ర సంఘం సుమన్, మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆగవు

-బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

-ధర్నా చౌక్ ఎత్తేసిన వారే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరం

- టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు, ఆగస్టు18 (తెలంగాణ పత్రిక):



కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగవని, ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వం పథకాలను నిలిపివేస్తోందని ప్రచారం చేయడం సరికాదన్నారు. కోర్టు నిర్దేశించిన గడువులోగా ప్రభుత్వం సమగ్ర కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేస్తుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం గౌరవిస్తూనే, పథకాల చట్టబద్ధత, రాజ్యాంగబద్ధత, ప్రజా ప్రయోజనాలను కోర్టుకు వివరిస్తుందని చెప్పారు. పేదలకు ఎలాంటి నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగించుకుంటుందని స్పష్టం చేశారు. రెండేళ్లుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ పథకాలకు సంబంధించిన నిధులను గ్రీన్‌చానల్ ద్వారా ప్రభుత్వం విడుదల చేస్తోందని యాదగిరి గుర్తుచేశారు. పథకాలను ఎత్తివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులతో సంబంధం ఉన్న ఒక న్యాయవాది ఈ పథకాలకు సంబంధించిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని యాదగిరి ఆరోపించారు. ఈ నేపథ్యంలో పథకాలపై మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయని, వాటిపై ప్రభుత్వం డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేయనుందని తెలిపారు. ఈ విషయంలో సానుకూల ఫలితం వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. పథకాల విషయంలో ఏవైనా న్యాయపరమైన లోపాలు ఉంటే, అవి గత ప్రభుత్వం 2014లో సరైన ఉత్తర్వులు ఇవ్వకపోవడం వల్లే తలెత్తాయని ఆరోపించారు. అప్పట్లోనే పథకాలకు చట్టబద్ధత కల్పించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదన్నారు. కౌంటర్ దాఖలు విషయంలో అధికారుల నిర్లక్ష్యమా, ప్రభుత్వ న్యాయపరమైన అంశాలను పరిశీలించే విభాగం లోపమా అనే అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. హైకోర్టు ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని దేవులపల్లి యాదగిరి విమర్శించారు. సంక్షేమ పథకాలపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వ హయాంలో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు ధర్నాలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని దేవులపల్లి యాదగిరి విమర్శించారు.

# స్వర్ణగిరిలో నృత్య ప్రదర్శన అలరించిన చిన్నారి మహోన్నత

మిర్యాలగూడ ప్రతినిధి //ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరిసిరిమువ్వ నాట్యాలయ గురువు కల కొండ రాము ఆధ్వర్యంలో చిన్నారులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కళా భారతిలో జరిగిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనభరిచిన మిర్యాలగూడ కి చెందిన రాగిరెడ్డి నవీన్ రెడ్డి సరితల కుమార్తె మహోన్నతకు మెమొంటో ను ఆలయ కమిటీ వారు అందజేశారు. కమిటీ వారి ద్వారా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు వచ్చిన భక్తులను ఆకర్షించుకున్నారు.

# శానిటేషన్, త్రాగు నీరు, వీధి దీపాల సమస్య పరిష్కరించాలి

-బీజేపీ కౌన్సిలర్ లు



కామారెడ్డి ,ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన శానిటేషన్, తాగు నీరు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి కి బీజేపీ కౌన్సిలర్ లు కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వర్షా కాలం ప్రారంభమైన నాటి నుండి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చెత్త, డ్రైనేజీ శుభ్రపరచడం, చెత్త బండి క్రమం తప్పకుండా రావటం, చెత్త బండి రిపేర్లు , వంటి సమస్యలు పరిష్కరించాలని, వీధి దీపాలు అన్ని వెలిగేలా చూడాలని, త్రాగు నీటి సరఫరా చేసే బోర్ల మోటార్లు రిపేర్లు ఉంటే వాటిని తొందరగా రిపేర్లు చేయాలని వార్డుల వారిగా జాబితా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా అందజేసినట్టు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



కామారెడ్డి, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో మొఘలుల మతోన్మాద మదాన్ని మట్టికరిపించిన మహావీరుడు, తెలంగాణ ప్రజలపై ఔరంగజేబు అరాచక పాలనను అంతమొందించిన పరాక్రమవంతుడు, గొల్లకొండ పై తెలంగాణ పౌరుషాన్ని పొగరుగా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని రేణుకా మాత ఆలయం ముందు ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి మిర్యాలగూడ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో కళాశాలలో మారకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు మారక ద్రవ్యాల వల్ల కలిగే పరిణామాలు వివరించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా మార్గద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి అన్నారు. యువత మహిళలు విద్యాసంస్థలు కేంద్రంగా చేసుకొని డ్రగ్స్ దుర్వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలకు సమాజంకు దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. విద్యార్థులు చెడు వేసనాల అలవాట్లు కు దూరంగా ఉండి విద్యా, క్రీడలు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సాధించాలని సూచించారు. ఆగస్టు 18న నిర్వహించిన జాతీయ డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి పాల్గొని మరకద్రవ్యాలు నిర్మూలనపై తమ వంతు బాధ్యతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని అవగాహనతోనే ఈ సామాజిక సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో, ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ శాఖ ఎస్సైలు, మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు విద్యార్డులు, అధికారులు, పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# అంబేద్కర్ సంఘం మండల అధ్యక్ష పదవికి వీరాస్వామి రాజీనామా

మంగపేట,ఆగస్టు,18(తెలంగాణ పత్రిక)

తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్ష పదవికి యెంపెల్లి వీరాస్వామి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ.. గత ఏడాది కాలంగా రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాలు, సంఘం వ్యవస్థాపకులు, సీనియర్ నాయకుల సూచనల మేరకు మండలంలోని గ్రామాల్లో అంబేద్కర్ భావజాలాన్ని విస్తరించేందుకు కృషి చేశానన్నారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల ప్రజలను అంబేద్కర్ సంఘం కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేశానని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు లభించిన నేపథ్యంలో అంబేద్కర్ సంఘం రాజకీయాలకు అతీతంగా స్వతంత్రంగా కొనసాగాలనే ఉద్దేశంతో మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.



తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎర్రుపల శ్రీహరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సెడ్రిక్‌లకు ఫ్యాక్స్ ద్వారా పంపడంతో పాటు సంఘం మండల వ్యవస్థాపకులకు అందజేసినట్లు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని కోరారు.ఇప్పటి వరకు తనకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వ్యవస్థాపకులు, గ్రామ నాయకులకు వీరాస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

**నూతనంగా నియమితులైన ఎస్సీ సెల్ నాయకులకు సన్మానం**

సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌లో ఇటీవల నియమితులైన పళ్ళికొండ యాదగిరి, మైప లాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యెంపెల్లి వీరాస్వామి, జిల్లా కార్యదర్శి మూగల చంటి, మంగపేట మండల అధ్యక్షులు బసరికాని హరికృష్ణ తదితరులను అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు ఆక రాధాకృష్ణ, పూజారి సురేందర్ బాబు, అయ్యోరి యానయ్య, కర్రి నాగేంద్రబాబు, ఎడ్ల నరేష్, చాదా మల్లయ్య, గాదె శ్రావణ్ కుమార్ తదితరులతో పాటు పలువురు సంఘం నాయకులు, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో చీడపీడల నివారణపై రైతులకు అవగాహన సదస్సు

**-గాలిపెల్లి గ్రామంలో యూపీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామంలో యూపీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి పంటలో వివిధ రకాల చీడపీడలు, వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోత్తూరు, నర్సక్కపేట, జవారిపేట, గాలిపెల్లి, తాళ్లపెల్లి, పత్తికుంటపల్లి, వంతడుపుల, రహీంకనుపేట తదితర గ్రామాలకు చెందిన సుమారు 450 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా యూపీఎల్ కంపెనీ ప్రతినిధులు పత్తి పంటలో ఆశించే వివిధ రకాల చీడపీడలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల వినియోగ విధానంపై రైతులకు వివరించారు. పంట దిగుబడులు పెంచడంతో పాటు నాణ్యమైన పత్తి ఉత్పత్తికి పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు.అలాగే యూపీఎల్ కంపెనీకి



చెందిన స్వీప్ పవర్ ఉత్పత్తికి సంబంధించిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని రైతులకు వివరించారు. కంపెనీ నూతనంగా తీసుకువచ్చిన గులాబీ రంగు పురుగు నివారణ మందు లార్విరాన్ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గులాబీ రంగు పురుగు నియంత్రణలో తీసుకోవాల్సిన చర్యలు, మందు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి హాజరైన రైతులకు యూపీఎల్ కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలు, పత్తి సాగులో ఎదురయ్యే చీడపీడల నివారణకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో



యూపీఎల్ కంపెనీ ఇండియా మార్కెటింగ్ హెడ్ రాఘవేంద్ర, వుడప బ్రహ్మారెడ్డి, రంజిత్ రెడ్డి, అశోక్, విష్ణురావు, గుంటి మహేష్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రశంసా పతకాలు అందుకున్న రెవెన్యూ ఉద్యోగులకు ఘన సన్మానం

**-కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా అభినందనలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి కె.ఎస్. కుమారిని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఎంపిక మేరకు స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా కె.ఎస్. కుమారి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను సీనియర్



సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించి, ఘనంగా సన్మానించారు.అదేవిధంగా వేములవాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మ దివ్య కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నందుకు ఆమెను సైతం అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియ ర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి చెన్న మాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ని. రామరాజు, జిల్లా కోశాధికారి దంత దేవదాసు, వేములవాడ మండల బాధ్యులు కె. రాజు రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.( పజలకు సేవలందించడంలో నిబద్ధతతో పనిచేసి ప్రశంసా పత్రాలు అందుకోవడం అభినందనీయమని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందించే అవకాశం కలుగుతుందని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీవి అన్నీ అబద్ధాలే.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు కొనసాగిస్తుంది

**-సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. కేటీఆర్ ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులు ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన కొన్ని జీవోలకు చట్టబద్ధత లేదని కోర్టు పేర్కొన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఈ పథకాల అమలుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు సంబంధించిన జీవోలపై హైకోర్టు ఈ నెల 12న మధ్యంతర స్టే విధించిందని, సెప్టెంబర్ 9 వరకు వేచి చూడకుండా స్టేను తొలగించేందుకు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు




ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారం వెనుక బీఆర్ఎస్ పాత్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి బీఆర్ఎస్ కుట్రలో భాగంగానే ఈ అంశాన్ని రాజకీయం చేస్తోందని సూర దేవరాజు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను కేటీఆర్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఎక్కడా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తామని చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రచారాన్ని నమ్మి ఆందోళన చెందవద్దని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని సూర దేవరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, జగన్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు, కూరపాటి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క నరసయ్య, కుడికల రవికుమార్, నాయకులు బొప్ప దేవయ్య, బైరి ప్రభాకర్, కంసాల మల్లేశం, ఇప్పపుల లక్ష్మణ్, ఆడెపు ప్రసాద్, పరశురాములు, సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా.. ఆర్థిక సహాయం

**-బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన సామాజిక వేత్త తూడి లచ్చన్న**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఇలుగునూరి శంకరమ్మ ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సామాజిక వేత్త శ్రీ తూడి లచ్చన్న మానవతా దృక్పథంతో స్పందించారు. శంకరమ్మ కుటుంబానికి అండగా నిలిచి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి తన వంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న తూడి లచ్చన్నకు మల్కాపూర్ గ్రామ ప్రజలు, శంకరమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా తూడి లచ్చన్న సేవా స్ఫూర్తిని చాటుతున్నారని గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించగా,ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన ఉప సర్పంచ్



చేగుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ నేతాజీ దేశభక్తి, త్యాగం, నాయకత్వం నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సైన్యం నిర్మించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ తో పాటు, చేగుంట ఏఎంసీ డైరెక్టర్ స్టాలిన్ నరసింహులు, వడియారం గ్రామ యువకులు ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రుల హామీ

(తెలంగాణ పత్రిక) ఆగష్టు 18

నూర్‌బాషా దూదేకుల సామాజిక వర్గం సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు. నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆ వర్గం ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని జేఏసీ ప్రతినిధులు మంత్రులను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రులు కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా నూర్‌బాషా దూదేకుల వర్గానికి విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మరింత ప్రయోజనం కలుగుతుందని



జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూర్ భాషా కులస్తులకు ప్రభుత్వం అందించే పథకాలు తదితర వివరాల కోసం ఏర్పాటుచేసిన వెబ్సైట్ ను మంత్రులు ప్రారంభించారు. నూర్ భాషా కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కార్పొరేషన్ ఏర్పాటుకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని ఈ



సందర్భంగా మంత్రులు జేఏసీ ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఎండీ రఫీ, వైస్ చైర్మన్ రాజ్ మోహమ్మద్, జనరల్ సెక్రటరీ సంధాని, అలాగే సాజిద్, షేర్ ఖాన్, చాంద్ పాషా, సలీం, నజీర్, అజారుద్దీన్, జాకిర్ పాషా, ఇబ్రహీం, షాజహాన్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు రైతులు ముందుకు రావాలి

చేగుంట ఆగస్టు 18 తెలంగాణ పత్రిక న్యూస్

చేగుంట మండలం లోని మక్కారాజ్ పేట గ్రామం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వానాకాలంలో వర్షపాతం లోటు, నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారి.ఎం . హరిప్రసాద్ సూచించరు. వరి పంటకు అధికంగా నీరు అవసరమవుతున్న నేపథ్యంలో, నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా కంది, పెసర, మినుము,



శనగ, మొక్కజొన్న, జొన్న, సజ్జ, వేరుశనగ, నువ్వులు తదితర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి ఆదాతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించే పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించు కుంటూ ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి హేమ భార్గవి సూచించరు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో పరకాల.. రాజకీయ విమర్శలకు కాంగ్రెస్ నేతల ఆగ్రహం

-అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
-పార్టీలకు అతీతంగా అర్హులకు
-సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
-యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

ఆత్మకూర్, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక):

పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి వివిధ పనులను చేపడుతున్నారని అన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. అర్హులైన



నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలను రాజకీయ పరంగా చూస్తున్నామని, అయితే అభివృద్ధి, సంక్షేమ అంశాలపై వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న పనులను ప్రజలు పరిశీలించాలని కోరారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మస్థలమైన అక్కంపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.10 కోట్ల నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి చేశారని శ్రీధర్ తెలిపారు. అక్కంపేట అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అన్ని పార్టీల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. రాజకీయ భేదాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, ముట్టి సతీష్, మనగాని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల రాజ్‌కుమార్, కడబోయిన రాజ్‌కుమార్, మహ్మద్ కరీం, దూరిశెట్టి శ్రవణ్, జక్కుల ప్రశాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు కుక్కల రమేష్, వైనాల శ్యామ్, జంగా కిషోర్, రితీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో సీట్ల భర్తీకి 25న కౌన్సెలింగ్

-ఎస్సీ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో రూ. కోటికి పైగా జమ
-ఎస్సీ సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో సీట్ల భర్తీపై జిల్లా కలెక్టర్ సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, తెలంగాణ పత్రిక

జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25 వ తేదీన స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎస్సీ సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆయా శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలో చదువుతున్న ప్రీ మెట్రిక్, మొత్తం 1,571 మంది విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో గత విద్యా సంవత్సరానికి చెందిన రూ. 35,66,900, అలాగే పోస్ట్ మెట్రిక్ మొత్తం 712 మంది విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 1,02,41,000 విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25వ తేదీన సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని సూచించారు. ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం




12.00 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 02.30 గంటల తరువాత కౌన్సెలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 5వ తరగతిలో 12, 6వ తరగతిలో 6, 7వ తరగతిలో 2, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 4, బైపీసీ 1, సీజీటీ 16 సీట్లు ఖాళీగా ఉన్నాయి. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 5వ తరగతిలో 20, 6వ తరగతిలో 8, 7వ తరగతిలో 2, 8వ తరగతిలో 1, 9వ తరగతిలో 4, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 20, బైపీసీ 17 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సిరిసిల్లలోని చిన్నబోనాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 5వ తరగతిలో 19, 6వ తరగతిలో 3, 8వ తరగతిలో 5, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 9, బైపీసీ 4 సీట్లు ఖాళీగా ఉన్నాయి. బోయినిపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో 5వ తరగతిలో 16, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 7, బైపీసీ 25 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇల్లంతకుంటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 5వ తరగతిలో 33, 6వ తరగతిలో 2, 7వ తరగతిలో 2, 8వ తరగతిలో 4, 9వ తరగతిలో 3, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 1, బైపీసీ 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వేములవాడలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 5వ తరగతిలో 6, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 9, బైపీసీ 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ముస్తాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో 5వ తరగతిలో 4, 6వ తరగతిలో 1, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 12, బైపీసీ 14 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల జోనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల డీసీఓ థెరిసా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న తదితరులు ఉన్నారు.

# ప్రజాధనం బుగ్గిపాలు.. మరమ్మత్తులకు నోచుకోని జనరేటర్



ముథోల్: 18ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని మండల పరిష త్తు కార్యాలయ ఆవరణలో జనరేటర్ మరమ్మతులకు నోచుకోకుండా నిరుపయోగంగా మారడంతో ప్రజా ధనం బుగ్గిపాలు అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల అవసరాల కోసం పాత ఎంపీడీవో కార్యాలయ భవనంలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు జనరేటర్ అధికారులు కొనుగోలు చేశారు. అయినప్పటికీ జనరేటర్ ను అవసరాలకు ఉపయోగించలేదు. దీంతో పట్టించుకోకపోవడంతో తప్పు పట్టి ప్రస్తుతం పని చేయని స్థితిలో ఉండడంతో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనం తో ఏర్పాటు చేసిన పరికరాన్ని సకాలంలో మరమ్మతులు చేయించి వినియోగంలోకి కొత్త భవనంలో వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి జనరేటర్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి



ముథోల్:18ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని నయా బాది చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని గౌడ సంఘ నాయకులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాడారన్నారు. ఆయన ధైర్యం పోరాట స్ఫూర్తి నాయకత్వం లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దీంతో గౌడ సంఘ నాయకుల పిలుపుమేరకు హైదరాబాద్ పట్టణంలోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముథోల్ నియోజకవర్గం గౌడ సంఘ నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు.

# డియేలను ప్రకటించి, పిఆర్సీ అమలు చేయాలి గుండవేని జగన్




ఓదెల ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఓదెల మండలంలోని కొలనూరు ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు గండవేని జగన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయి ఉన్న 6 డి ఏ లను వెంటనే ప్రకటించాలని, పి ర్ సి ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు విధివిధానాలను రూపొందించి కార్డులను అందించాలని, అందుకు అనుగుణంగా ఆసుపత్రుల జాబితాను ప్రకటించాలని, మరియు ప్రమోషన్లతో కూడిన ట్రాన్స్ఫర్ల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండ రవిందర్ , జిల్లా బాధ్యులు సదానందం,వెంకట రమణారెడ్డి,వంశీకృష్ణ, రాజెందర్ రెడ్డి,మల్లయ్య తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

-విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, ఆగస్టు 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ఏర్పాటు చేసేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే కామారెడ్డి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ద్వారా జి.ఓ.ఆర్.టి. నం.145, తేదీ 04-08-2026 ద్వారా కామారెడ్డి జిల్లా, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రూ.200 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సమీకృత వసతి పాఠశాల ద్వారా విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యకు అవసరమైన విద్యా వాతావరణం, ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సదుపాయాలు, వసతి, భోజనం తదితర ఆధునిక మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కామారెడ్డి విద్యార్థులకు గొప్ప అవకాశంగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించి పోటీ ప్రపంచానికి వారిని సిద్ధం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాసంస్థల ఆధునీకరణ, మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, ప్రయోగశాలలు, ఆధునిక భవనాల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కామారెడ్డిని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా రూ.200 కోట్ల ప్రాజెక్టు మరో కీలక ముందడుగు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తామని, కామారెడ్డి నియోజకవర్గ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలోనే ఈ విద్యాలయాన్ని నిర్మించడం జరుగుతుందని మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా శ్రీనివాస్, డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన డా. పగడాల కాళీ ప్రసాదరావు



ఆత్మకూర్, ఆగస్టు 18: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ మండలం చౌళ్లపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఆదరసాని బాబురావు, లక్ష్మీబాయి, పూజారి లక్ష్మయ్య, కొనగాని కనకయ్య కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాదరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ,సర్పంచ్ మోరె రాజేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ కి ఘన నివ్వాలి... ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక):-

సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని గౌడ సంఘం భవనంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించరు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలు స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా హార్వెస్టర్లు అందజేత





చేగుంట మండల్ తెలంగాణ పత్రిక(17/08/2026

చేగుంట పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ఏఐఎఫ్ - పథకం కింద హార్వెస్టర్ రుణాలు మంజూరు చేశారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్,బెదరం నరేష్ లకు సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా హార్వెస్టర్లను అందజేశారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు ఆదాయం పెంచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ జి. వినయ్ కుమార్, ప్రాంతీయ మేనేజర్ రాజయ్య, ఫీల్డ్ అధికారి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీ..!

-పోలీసుల విచారణతో వెలుగులోకి...!!?

పాపన్నపేట,ఆగస్టు18:(తెలంగాణ పత్రిక)

ఏడుపాయల శ్రీవనదుర్గామాత ఆలయ పరిధిలోని టేకులబొడ్డె వద్ద జాతర సమయంలో వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన 25 కేవీఏ త్రీ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.విద్యుత్ శాఖకు చెందిన అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి నియంత్రిక చోరీకి గురైన విషయం తెలియకపోవడం చర్చనీయాంశంగా మారింది. జాతర సమయంలో భక్తులు,వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా కోసం టేకులబొడ్డె పరిధిలో 25 కేవీఏ త్రీ ఫేస్ నియంత్రికను ఏర్పాటు చేసినట్లు సమాచారం.అయితే కొంతకాలంగా అది కనిపించకుండా పోయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది గుర్తించకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. మరోవైపు అనుమానాస్పదంగా సంచరిస్తున్న కొందరిని కొల్చారం పోలీసులు విచారించగా విద్యుత్ నియంత్రిక చోరీకి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది.పోలీసులు విచారణ సందర్భంగా ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చోరీ ఘటన బయటపడింది. పోలీసుల ద్వారా సమాచారం అందే వరకు తమ పరిధిలోని విద్యుత్ నియంత్రిక చోరీకి గురైన విషయం సంబంధిత అధికారులకు తెలియకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధాన పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రమైన ఏడుపాయల పరిధిలో విద్యుత్ పరికరాల భద్రతపై పర్యవేక్షణ ఏ మేరకు ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన విద్యుత్ పరికరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ చోరీ జరిగిన విషయం పోలీసుల విచారణతో బయటపడటం విద్యుత్ శాఖ పర్యవేక్షణ తీరుపై విమర్శలకు దారితీస్తోంది. ఘటనపై పూర్తి వివరాలు, చోరీకి సంబంధించిన వ్యక్తులపై పోలీసుల దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

-బీసీ జెఏసి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి
పూలమాల వేసి నివాళులు అర్పించిన...
బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి //ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని బిసి జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలురావు సతి గృహంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా పూలమాలతో గవన్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయిలపై పోరాడిన యోధులు మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు దొరల అరాచకాలకు మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. పాపన్న ఒక సామాన్య గౌడ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అతనికి ప్రజల కష్ట సుఖాలు తెలుసని అన్నారు. బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక ఆర్థిక దౌర్జన్య రాజకీయ పరిస్థితులను గమనించేవారన్నారు. యుక్త వయస్సు వచ్చేనాటికి దౌర్జన్యాలను దోపిడి వర్గాలను క్రమక్రమంగా వ్యతిరేకించేవాడన్నారు. తాబేదారులు జమీందారులు జాకీ ర్దారులు దొరలు భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగు వారి జెండా ఎగరవేయాలని ఆ దిశగా నిర్ణయం ప్రస్థానం ప్రారంభించారన్నారు. అయితే సాయన్నకు ఏలాంటి వారసత్వ నాయకత్వం ధనం అధికారశీ గాని లేవని అన్నారు. తన సొంతంగా గేరెళ్ల సైన్యాన్ని తయారు చేసుకుని ఆ సైన్యం ద్వారా మొగల్ సైన్యం పై దాడి చేసి తన సొంత ఊరు కిలాసాపూర్లోని రాజధానిగా చేసుకొని 1675 పాపన్న గౌడ్ రాజ్యాన్ని స్థాపించాడన్నారు. ఒక సామాన్యమైన వ్యక్తి శత్రువు దుర్భేగ్యమైన కోటలను వశపరచుకోవడం అతని దుర్మార్గానికి నిదర్శనం అని అన్నారు. పాపన్న గౌడ్ 20గోడలను ఆధీనంలోకి తెచ్చారన్నారు. ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను చివరకు గోల్కొండ కోటను సాధన పరచుకొని ఏడు నెలల పాటు అధికారం చలాయించారన్నారు. అలాగే భువనగిరి కోటను రాజధానిగా చేసుకుని 30 సంవత్సరాలు పరిపాలించారన్నారు. కాబట్టి శ్రీ సరదా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా ముఖ్యంగా యువకులు ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి నడుంబిగించి కలిసి కట్టుగా కృషి చేయాలి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో.బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు, ముదిరాజ్ సామాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుడు యం డీ మహమ్మద్ కొత్తగూడెం బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, నిఖిల్, నాగరాజు, చైతన్య, భరత్, ఈశ్వర్, కార్తీక్, సుమన్, నవీన్, శివ, అనిల్, భాను, విక్రమ్, సాయిరాం, జాన్, గోపి దత్తు, రాజేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సల్లూరి గోపాల్

సిరిసిల్ల ఆగస్టు 18 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సల్లూరి గోపాల్ ఎన్నికయ్యా రు. ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లా లోని పోలీసు సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. సిబ్బంది హక్కులు, ప్రమోషన్లు, బదిలీలు, వసతి సౌకర్యాల విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పోలీసు శాఖలో సిబ్బంది ఎదుర్కొం టున్న ఇబ్బందులను గుర్తించి, వాటికి



పరిష్కార మార్గాలు చూపడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని సల్లూరి గోపాల్ పేర్కొన్నా రు. తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో సమన్వయంతో పనిచేస్తానని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# నార్సింగిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

పాపన్నపేట, ఆగస్టు 18:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం, నార్సింగి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పాపన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ (SI) శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మొఘలాయిల అణచివేతకు వ్యతిరేకంగా, బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు



తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు కొనియా డారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు,



గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు పార్థివ దేహాలకి నివాళులు.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మాడుగులపల్లి //నల్గొండ//ఆగస్టు 18:
(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన లావుడి అశోక్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వెళ్లి వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. మాడ్గులపల్లి మండలం పోరెడ్డి గూడెం గ్రామానికి చెందిన పోరెడ్డి సందీప్ రెడ్డి స్వాగస్థులు అవడంతో వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# "బిడ్డ భవిష్యత్తు కోసం కనికరించండి"

-ఆస్థి కోసం కన్నేసిన ప్రభుత్వ టీచర్లు...
-టీచర్ల అమానుషం, ఆస్థి పత్రాలు,15 తులాల బంగారం లాక్కున్నారు...!
-"బిడ్డ భవిష్యత్తు కోసం కనికరించండి" అంటూ కలెక్టర్ ముందువింతంతువు కన్నీరులి
-ధర్మపురిలో వింత ఘటనం
-భర్త చావు... అన్న-వదిన దోపిడీ!



జగిత్యాల, ఆగస్టు 18 ( తెలంగాణ పత్రిక ):

గుండెపోటుతో భర్తను కోల్పోయిన బాధ ఒకవైపు, మరోవైపు కట్టుకున్న వారే ఆస్తి కోసం గొంతు పిసుకుతున్నారనే భాధతో ఓ వింతంతువు మానసిక క్షోభను అనుభవిస్తు
మానవత్వానికే మాయని మచ్చగా మిగిలిన ఈ ఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయమై జగిత్యాల జిల్లా కలెక్టర్ కు తన కూతురు చిన్మాయితో కలిసి వింతంతువు మానస న్యాయం చేయాలనీ వినతిపత్రం సమర్పించారు.

**మానస తెలిపిన వివరాల ప్రకారం....**

ధర్మపురికి చెందిన దహగాం గిరీష్ 2025 ఏప్రిల్ 18న అకస్మాత్తుగా గుండెపోటుతో కన్నుమూశారు. భార్య మానస, 10 ఏళ్ల కూతురు చిన్మయి అనాథలయ్యారు. ఈ విషాదాన్ని కూడా లెక్క చేయకుండా గిరీష్ అన్న దహగాం గణేష్, వదిన కాసర్ల లావణ్య ఆస్తిపై కన్నేశారు. ఆస్తి పత్రాలు, బంగారం బందీ గిరీష్ పేరున ఉన్న పొలం పత్రాలు, ఇంటి పత్రాలతో పాటు సుమారు 15 తులాల బంగారాన్ని కూడా వారు బలవంతంగా తమ వద్ద ఉంచుకున్నారని మానస ఆరోపించారు. "అక్కా, భావ అని కాళ్లు పట్టుకుని బతిమాలాను. నా బిడ్డ చదువు కోసం, భవిష్యత్తు కోసం ఇవ్వండి వేడుకున్నాను. కానీ కనీసం కనికరం కూడా చూపలేదు" అంటూ మానస గుక్కపెట్టి ఏడ్చారు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటే... ఆరోపణలు ఎదుర్కొంటున్న గణేష్ ధర్మపురి లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండగా, తోటి కోడలు కాసర్ల లావణ్య జగిత్యాల రూరల్ మండలం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. పిల్లలకు విలువలు నేర్పాల్సిన వారే, ఓ వితంతువును, చిన్నారిని వేధిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కలెక్టర్‌కు పరుగు... న్యాయం కోసం పోరాటం ఎక్కడా న్యాయం జరగకపోవడంతో విసిగిపోయిన మానస, కూతురు చిన్మయితో కలిసి నేరుగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. "మాకు న్యాయం చేయండి సార్. ఆస్తి పత్రాలు, బంగారం ఇప్పించండి" అంటూ వినతిపత్రం అందజేశారు. న్యాయ నిపుణులు ఏమంటున్నారు? హిందూ వారసత్వ చట్టం 1956 ప్రకారం భర్త చనిపోతే ఆస్తిలో భార్య, పిల్లలదే మొదటి హక్కు అన్నారు. అన్నకు ఎలాంటి వాటా ఉండదని,అలాగే స్త్రీకి ఇచ్చిన బంగారం "స్త్రీధనం" కిందకు వస్తుందని,దాన్ని ఎవరూ అడ్డుకోలేరని, బాధితులు వెంటనే పోలీస్ కంప్లైంట్, రెవెన్యూ అధికారుల ద్వారా వారసత్వ సర్టిఫికేట్, డీ ఎల్ ఎస్ ఏ ద్వారా ఉచిత న్యాయ సహాయం తీసుకోవచ్చని చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి డీఈఓ కు ఫిర్యాదు చేయాలని వారు సూచిస్తున్నారు. భర్త లేని లోటును భర్తీ చేయకుండా, ఉన్న కొద్దిపాటి ఆస్తి కోసం సమాజానికి దిక్సూచిగా ఉండాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు స్పందించి తక్షణ న్యాయం చేయాలని మానస కోరుతున్నారు.

# కోటగిరిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 18.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ. జయంతిని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సోంపూర్ పోచిరాం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కోటగిరి మండల ఎంఆర్పిఎస్ నాయకులు పోచీరం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచిరాం మాట్లాడుతూ.. అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని ఆయన పేర్కొన్నారు. సామాజిక అసమానతులను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆత్మగౌరవం సామాజిక న్యాయం కోసం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లాలయ్య శ్రీను పోశెట్టి సుధాకర్ విజయ్ శంకర్ కిరణ్ పోశెట్టి కర్ణం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రభుత్వ సలహాదారు



కామారెడ్డి, ఆగస్టు 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్ కుమారుని వివాహ విందుకు ప్రభుత్వ సలహాదారు మమతల్లి షబ్బీర్ మంగళవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 18.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ. జయంతిని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సోంపూర్ పోచిరాం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కోటగిరి మండల ఎంఆర్పిఎస్ నాయకులు పోచీరం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచిరాం మాట్లాడుతూ.. అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని ఆయన పేర్కొన్నారు. సామాజిక అసమానతులను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆత్మగౌరవం సామాజిక న్యాయం కోసం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లాలయ్య శ్రీను పోశెట్టి సుధాకర్ విజయ్ శంకర్ కిరణ్ పోశెట్టి కర్ణం సాయిలు తదితరులు పాల్గొన్నారు.